క్లుప్తంగా

రామారెడ్డిలో ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం



రామారెడ్డి : క్రీడల గ్రామంగా పేరుగాంచిన రామారెడ్డి క్రీడా మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవం వేళ రెండ్రోజుల పాటు నిర్వహించిన తలపెట్టిన ఫుట్‌బాల్ టోర్నీ గురువారం ప్రారంభమైంది. ఈ టోర్నీ మెగా హిందూ ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహించినట్లుగా నిర్వాహకులు శ్రీధర్ తెలిపారు. ఈ ఫుట్‌బాల్ టోర్నీ కరీంనగర్, ఉమ్మడి జిల్లా జట్లతోపాటు 18 జట్లు పాల్గొంటున్నాయి.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు దూరిశెట్టి అశోక్, ఉపాధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి శెట్పల్లి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి చింతకుంట పెద్ద సాయిలు, కోశాధికారి గంట్లంబొట్ల అనిల్‌కుమార్, స్పీకర్ రాములు, ప్రచార కార్యదర్శి కాశీరాం తదితరులను ఎన్నుకున్నారు.

ఫ్రీజర్ వితరణ



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి విశ్రాంత ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి ఫ్రీజర్‌ను వితరణ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. విశ్రాంత ఎంపీడీవో తండ్రి వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ. 75 వేలు విలువ ఉన్న ఫ్రీజర్‌ను గ్రామానికి అందజేసినట్లు తెలిపారు. అలాగే వెంకన్నగారి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠ రథంను వెంకన్నగారి శోభశ్రీనివాస్‌రెడ్డి గ్రామానికి ఇచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



మద్నూర్(జుక్కల్) : పాఠశాల, కళాశాల విద్యార్థులు విద్యార్థులు కష్టపడి చదవాలని స్థలదాత శ్రీకుమార్ లక్ష్మీకాంత్ ఇనాని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాల, గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని దానంగా ఇచ్చిన శ్రీ కుమార్ లక్ష్మీకాంత్ ఇనాని, కుటుంబ సభ్యులు గురువారం మద్నూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక రాంసుఖ్‌బాల్‌ముకుంద్ ఇనాని టీఎస్‌ఆర్‌ఎస్ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



రాజంపేట : రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని గురువారం ఆర్గొండలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు వినోద్, మండల ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, కార్యదర్శి సంజీవ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు బీరయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు సహదేవ్, సలహాదారులు సట్టిగారి నర్సింలు తదితరుల పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చరిత్రాత్మకం



భిక్కనూరు : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం చరిత్రాత్మకం అని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి అన్నారు. గురువారం వారు భిక్కనూరులో మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌పార్టీ నైజమన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు.



జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కే వెంకట రమణారెడ్డి



జుక్కల్ క్యాంప్ ఆఫీస్‌లో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదుట..



బాన్సువాడలో జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారాయణ



జిల్లా కేంద్రంలోని కోర్టులో..



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



పిట్లం మదర్సాలో..



రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో..



కౌలాస్ కోట వద్ద జెండా సంబురాల్లో చిన్నారులు



భిక్కనూరులోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



సౌత్‌క్యాంపస్‌లో..



బీబీపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద..



బీబీపేట ప్రధాన చౌరస్తాలో..



నస్రుల్లాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో..



తాడ్వాయిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

మువ్వన్నెల రెపరెపలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధికారులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. పాఠశాలల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



తాడ్వాయి మండలపరిషత్ కార్యాలయంలో..



తాడ్వాయి రవీంద్ర భారతి పాఠశాలలో..



సదాశివనగర్ మోడల్ స్కూల్‌లో జెండాకు వందనం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



సదాశివనగర్ తహసీల్దార్ కార్యాలయంలో..



మాచారెడ్డిలో..



బాన్సువాడ మండల కార్యాలయం వద్ద..



కోనాపూర్‌లో..



లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో..



లింగంపేటలో మండల విద్యా వనరుల కేంద్రంలో..



రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో..



కామారెడ్డి మహవీర్ జైన్ భవన్ వద్ద..



బిచ్కుంద తహసీల్దార్ కార్యాలయంలో..



నాగిరెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో..



దోమకొండ ఎంపీడీవో కార్యాలయంలో..



దోమకొండలోని గడికోటలో..



గాంధారి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



గాంధారిలో మండల పరిషత్ కార్యాలయం వద్ద..



నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద..



మద్నూర్ తహసీల్ కార్యాలయంలో..

మద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో..

ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో..

ఎల్లారెడ్డిలో వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో..

మాచారెడ్డి పీఎస్‌లో.. రాజంపేటలో..

బ్యాంక్ సేవలపై అవగాహన

దోమకొండ : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ దోమకొండ బ్రాంచ్ అధికారులు గురువారం అంబేడ్కర్ కెనరా విద్యాజ్యోతి కార్యక్రమంను స్థానిక బాలికల పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాజేష్ మాట్లాడారు. ప్రతి ఏడాది వారి బ్యాంకు ఈ కార్యక్రమం ద్వారా మంచి ప్రతిభ కనబర్చిన బాల, బాలికలకు మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్నామన్నారు. 5 నుంచి 7వ తరగతి బాలికలకు రూ. 3 వేలు, 8 నుంచి 10వ తరగతి బాలికలకు రూ 5 వేలు చొప్పున అందిస్తున్నామన్నారు. కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయం వారి పిలుపు మేరకు 26 సర్కిల్ కార్యాలయాలు 177 ప్రాంతీయ కార్యాలయాలు 7,457 శాఖలకు ఈ మెరిట్ స్కాలర్‌షిప్ అందజేయాల్సిందిగా ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ పాఠశాల హెచ్‌ఎం శరత్ కుమార్, మాజీ ఎంపీపీ కనుగంటి శారద నాగరాజ్, మాజీ సర్పంచ్ నల్లపు శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌ను అందిస్తున్న రాజేశ్

విద్యార్థులకు పురస్కారాలు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం లింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'అవ్వతాతలకు ఉత్తరం సృజనాత్మకత రచన' వర్క్ షాప్‌లో ప్రతిభ చూపినందుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాప్రతాలు, బహుమతులు అందజేశారు. పత్తిపాక ఫౌండేషన్, గడిపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవ్వతాతలకు ఉత్తరం కార్యశాల బాగుందని లింగాపూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీ నర్, తెలుగు పండిత్ నమిలికొండ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

వర్షాల కోసం కప్పతల్లి ఆటలు

మాచారెడ్డి : కార్తెలన్నీ కరిగిపోతున్నా వర్షాలు కానరాకపోవడంతో మండలంలోని అక్కాపూర్‌లో గురువారం గ్రామస్తులు కప్పతల్లి ఆట ఆడారు. కప్ప తల్లి, కప్ప తల్లి కడుపు నిండ నీళ్ళు పోయి అంటూ కర్రకు కప్పను కట్టి పాట పాడుతూ ఊరంత తిరిగారు.

దంపతులను ఆశీర్వదించిన జగదీశ్వర్ గుప్తా

కామారెడ్డి అర్బన్ : పారిశ్రామిక వేత్త త్యార్ల వనజ, వెంకటరాములు కుమార్తె సుభాషిణి–సాచిత్‌ల పెళ్లి వేడుకకు వైఎస్సార్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడకజగదీశ్వర్‌గుప్తా, రుక్మిణి దంపతులు హాజరై ఆశీర్వదించారు.

కొత్తాబాదిలో రుణమాఫీ సంబురాలు

బాన్సువాడ రూరల్ : రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంపై మండలంలోని కొత్తాబాదిలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుల పంటరుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నా యకులు షావలీఖాన్,నాని, షాదుల్, మున్వర్, సా యిలు, శంకర్, గోపాల్, అబ్రార్, కృష్ణ, లతీఫ్ మహిమూద్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు

బాన్సువాడ రూరల్ : మండలంలోని కోనాపూర్ మాజీ సర్పంచ్ వెంకట రమణారావు తన తాత నర్సింగ్‌రావు, నానమ్మ శాంతాబాయిల జ్ఞాపకార్థం ప్రతి ఏటా పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరిస్తున్నారు. గురువారం కోనాపూర్ జెడ్పీహైస్కూల్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా గతేడాది పదో తరగతిలో 9.5 జీపీఏ సాధించిన ఏ ప్రియదర్శిణి, 9.2 సాధించిన సాత్విక, తో పాటు 9 జీపీఏ సాధించిన దొడ్ల రమ్యలకు బంగారు పతకాలు బహుకరించారు. వీరితో పాటు తెలుగు మీడియంలో 8.8మార్కులు సాధించిన ఎం. సంధ్యకు కూడా మాజీ ఎంపీటీసీ హన్మాండ్లు, ప్రధానోపాధ్యాయులు శేఖర్, జీపీ కార్యదర్శి భరత్‌లతో కలిసి పతకాలు అందజేశారు.

జ్ఞాపికను బహూకరిస్తున్న రమణారావు

సంక్షిప్తం

పార్ట్‌టైం ఉద్యోగికి సన్మానం

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలం బూర్గుల్ గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పార్ట్ టైం అటెండర్‌గా పనిచేసిన మౌలానాను గురువారం స్థానిక యువకులు ఘనంగా సన్మానించారు. పదవీవిరమణ వరకు ప్రభుత్వ ఉద్యోగం రాకున్నా, పార్ట్‌టైం అటెండర్‌గా మౌలానా అందించిన సేవలను యువకులు గుర్తించారు. ఆయన ఆర్థిక పరిస్థితిని గమనించి రూ. 10వేల ఆర్థిక సాయం చేశారు.

మండల టాపర్‌కు..

గాంధారి(ఎల్లారెడ్డి) : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి గత వేసవిలో జరిగిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు 9.8 జీపీఏ సాదించి మండల టాపర్‌గా నిలిచిన కృష్ణ గోపాల్‌ను, హెచ్‌ఎం వెంకటేశ్వర్ గౌడ్‌ను గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి రూ.2000 నగదు పురస్కారం అందజేశారు. పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

వజ్జపల్లిలో యువకుడికి..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని వజ్జపల్లి గ్రామానికి చెందిన గరిడె నవీన్ అనే యువకుడు ఇటీవల ఏఈగా ఎంపిక కావడంతో గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎర్రం నర్సయ్య మాట్లాడుతూ తమ గ్రామం నుంచి నవీన్ ఏఈగా ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు, నాయకులు శ్రీనివాస్, గాదె చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

75వ సారి రక్తదానం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది శ్యాంగోపాల్‌రావు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 75వసారి రక్తదానం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి శ్యాంగోపాల్‌రావు 75 సార్లు రక్తదానం చేయడం పట్ల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త బాలు, చైర్మన్ ఎం.రాజన్న ఈ సందర్భంగా శ్యాంగోపాల్‌రావును అభినందించారు.

నేటి నుంచి అమరనాథ్ శివలింగ దర్శనం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి విద్యానగర్ రోటరీ ఆడిటోరియంలో ఈనెల 16న శుక్రవారం ఉదయం 10.30 నుంచి అమర్‌నాథ్ శివలింగ దివ్యదర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం ఇన్‌చర్జిజ జయదీదీ తెలిపారు. అమరనాథ్ శివలింగ దర్శనం ఈనెల 18వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందన్నారు.

పూసల సంఘం కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ పూసల సంఘం అధ్యక్షునిగా గంట శ్రీనివాస్, కార్యదర్శిగా ముద్రకోల శ్రీశైలం, కోశాధికారిగా కావేటి సంతోష్‌లు ఎన్నికైనట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు లింబాద్రి తెలిపారు.